# ఆదుకుంటున్న సర్కారుకు అండగా ఉండాలి

- **మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి**

గోపాల్‌పేట, నవంబర్ 27 : అన్నివర్గాల ప్రజలను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కారుకు అండగా ఉండాలని, అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ బీ ఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె మండలంలోని ఏదుట్లలో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం న్విహించారు. ప్రచారం కోసం గ్రామానికి వచ్చిన ఆమెకు గ్రామస్తులు ఘనం గా స్వాగతం పలికారు. కేసీఆర్ సర్కారు సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యాని ఫెస్టోలో ప్రకటించిన పథకాలు, సీఎం కేసీఆర్ సర్కారు వచ్చాక గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగేందుకు మరోసారి కేసీ ఆర్ సర్కారును అధికారంలోకి తెచ్చుకుందామన్నారు. కేసీఆర్ సర్కారు వచ్చాక రైతులకు సాగునీరు, 24గంటల కరెంట్, రైతు బంధు, మద్దతు ధరకు ధ్యానం కొనుగోలు వంటి వాటితో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. కేసీఆర్ సర్కారులో రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అభివృద్ధి కొనసాగేందుకు బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకుం దామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీలత, ఎంపీటీపీ బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాంత్రిరావు, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, బీ ఆర్ఎస్ మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు, జనుంపల్లి అనురాధ, యూత్ అధ్యక్షులు రాజేశాచారి, గ్రామ అధ్యక్షుడు ధర్మయ్య నాయకులు యాదగిరి, విష్ణు, కిశోర్‌రావు, చల్మారెడ్డి, నర్సింహ, పర్వతాలు, భారతమ్మ, ప్రమీల, సాయిలీల, రాధ, మాధవి, స్వప్న పాల్గొన్నారు.


ఏదుట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి


తండాల్లో ఇంటింటి ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ ప్రత్యూష

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఖిల్లాఘణపురం, నవంబర్ 27 : నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డికి ఇవ్వాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మం డలంలోని ఘణపురంతండా, ముందరికుంటతండా, కర్నెతండాల్లో ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు తండావాసులు ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ నియోజవకర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని, నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవ చేసుకునే అవకాశం మంత్రికి ఇవ్వాలని అన్నారు. ఐదేండ్లలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడని, మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకోవాలన్నారు. వలసల ఖిల్లాను సేద్యపు ఖిల్లాగా మార్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డిదని అందుకు ఆయనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దాం

- **బలిజపల్లి సర్పంచ్ జయంతి**

పెద్దమందడి, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిద్దామని బలిజపల్లి సర్పంచ్ జయంతి అన్నారు. మండలంలోని బలిజపల్లి , ఎర్రగట్టు, బోరింగ్ తండా తదితర గ్రామాల్లో ఆమె సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు అండగా నిలబడి భారీ మెజార్టీతో గెలిపించుకొని వనపర్తి అభివృద్ధిని కొనసాగిద్దామన్నారు. ప్రజలు ఆలోచించి మంచి చేసే నాయకుడికి మరోసారి పట్టం కట్టాలన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి కృష్ణానీటిని నియోజకవర్గానికి తీసుకొచ్చి ప్రతి ఎకరాను తడిపారన్నారు. నేడు ఎక్కడ చూసినా పచ్చదనంతో పంటలు కన్పిస్తున్నాయన్నారు. గ్రామాలాభివృద్ధే ధ్యేయంగా మంత్రి నిరంజన్‌రెడ్డి పనిచేస్తున్నారని, ఇంకా మిగిలిపోయిన పనులను రానున్న ఎన్నికల్లో గెలిపించుకొని పూర్తి చేసుకుందామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని, సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదని గుర్తుచేశారు. ప్రచారంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకుందాం

పెద్దమందడి, నవంబర్ 27 : నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల నాయకులు కోరారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న పెద్దమందడి గ్రామస్తులను సోమవారం బీఆర్ఎస్ నాయకుడు కురుమూర్తి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన వారిని కలుసుకొని నియోజకవర్గ అభివృద్ధిని అత్యంత వేగవంతంగా చేపట్టిన మంత్రి నిరంజన్‌రెడ్డికి ఓటు వేసి ఆయన గెలుపులో భాగస్వాములు కావాలని కోరారు. పెద్దమందడి మండలానికి సాగునీరు తీసుకొచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపారని అలాంటి నాయకుడిని మరోసారి గెలిపించుకుందామని అందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 27 : మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో ఇతర పార్టీల కంటే దూకుడుగా కొనసాగిస్తున్నది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు, మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు జట్లుగా ఏర్పడి ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. రాష్ట్రంలో మూ డోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని చెబుతున్నారు. పార్టీ మ్యానిఫెస్టో ప్రతులను వారు ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు.


బలిజపల్లిలో మహిళలతో కలిసి బొడ్డెమ్మలు వేస్తున్న సర్పంచ్ జయంతి

### శ్రీరంగాపురం మండలంలో..

శ్రీరంగాపురం, అక్టోబర్ 27 : మండలంలోని శ్రీరంగాపురం, వెంకటాపురం, కంబాళాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేర కు ఇంటింటి ప్రచారంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తు న్నామన్నారు. గ్రామంలో గడపగడపకూ తిరుగుతూ గత తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మహేశ్ గౌడ్, జలీల్ , రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


హైదరాబాద్‌లో పెద్దమందడివాసులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


పెబ్బేరులో మంత్రి నిరంజన్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న నాయకులు


శ్రీరంగాపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు